

## టీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ డిపో-1లో..

దసరా శరన్నవరాత్రుల అనంతరం విజయదశమిని పురస్కరించుకొని గౌలిగూడ లోని టీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ డిపో-1లో దుర్గామాత అమ్మవారికి పూజలు చేశారు.



డిపో-1లోని గ్యారేజీ, సెక్షన్లతో పాటు సీఎం ప్రత్యేక వాహనం, రాజధాని, లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సులకు డిపో మేనేజర్ కృష్ణారెడ్డి పూజలు చేపట్టారు. పూజల్లో డీఐ స్వాతి, ఎంఎఫ్ ధనుంజయ్‌రావు, మెకానికల్ సూపర్‌వైజర్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు వెంకన్న, కృష్ణయ్య, డిపో-1 డీసీ శ్రీనివాసాచారి, అధికారులు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24**

## కార్వాన్ అభివృద్ధి కృషి



కార్వాన్‌లోని మహబూబ్ ఫంక్షన్ హాల్లో ముస్లిం మత పెద్దలతో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్వాన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజలు సహకరిచాలని అన్నారు. నానల్‌నగర్ డివిజన్‌లో కాలనీల సంఘాల నాయకులతో ఎమ్మెల్యే మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పాల్గొన్నారు. **- కార్వాన్ / మెహిదీపట్నం, అక్టోబర్ 24**



లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని సీఆర్‌పీఎఫ్ డీఐజీ ఎస్.ఎన్.మిశ్రా దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు కె.వెంకటేశ్, బి.మారుతి, యాదవ్, కె.విష్ణుగౌడ్, కాశీనాథ్‌గౌడ్, బద్రీనాథ్ గౌడ్, జి.అరవింద్ కుమార్, ఎ.మాణిక్‌ప్రభుగౌడ్, శేషునారాయణ పాల్గొన్నారు.

– చాంద్రాయణగుట్ట, అక్టోబర్ 24

## మహంకాళి అమ్మవారి ఆలయంలో..



మాసాబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌ఏఎఫ్‌ఏయూ ఆవరణలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు నిర్వహించారు. శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం విజయదశమిని పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేకంగా అలంకరించారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి దంపతులు, చైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి, అశోకా విల్లాస్ విజయ భాస్కర్ రెడ్డి, రాజధాని బ్యాంక్ చైర్మన్ వేమి రెడ్డి నర్సింహారెడ్డి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి జస్టిస్ దంపతులను శాలువాతో సన్మానించారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలను నిర్వహించారు. కార్య క్రమంలో ఆలయ దాతలు వంగాల సంజీవ రెడ్డి, కసిరెడ్డి పాండురంగా రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24**





నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లో జరిగిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



రెడ్‌హిల్స్ డివిజన్ చింతల్‌బస్తీలో ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ బాపూఘాట్ సంగం రాం లీల మైదానంలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ చైర్మన్ బి.మహేందర్‌గౌడ్



గోల్కొండ కోటలో అమ్మవారికి పూజలు చేస్తున్న విజయ తెలంగాణ ఉత్సవ సమితి అధ్యక్షుడు జెన్న సుధాకర్, నాయకులు నవీన్



లంగర్‌హౌస్ సంగం వద్ద వేడుకలకు వచ్చిన వారికి వాటర్ పాకెట్లు అందజేందుకు వచ్చిన ఆరెకటిక సంఘం నాయకులు బందులాల్, మధుసూదన్, బ్రిజ్ మోహన్, రాజేందర్



కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ కోటలో జరిగిన దసరా ఉత్సవాల్లో రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న హిందూ సేవా సమాజ్ చైర్మన్ సిరుగుమల్లె రాజువస్తాద్

జంగమ్మెట్ శ్రీబాలభక్త సమాజం అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలో పూ జలు జరిపించి రావణా దహన కార్యక్రమాన్ని భక్తుల కోలాహలం న డుమ నిర్వహించారు.

– చాంద్రాయణగుట్ట, అక్టోబర్ 24



## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ఎన్నికల నేపథ్యంలో కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలోని జియాగూడ డివిజన్ సంజయ్‌నగర్‌లో సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి పోలీస్ అధికారులతో కలిసి సోమవారం ఆకస్మికంగా రౌడీషీటర్ల ఇండ్లకు వెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండాని, రౌడీషీటర్లపై నిఘా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో కుల్సుంపురా ఇన్



స్పెక్టర్ అశోక్‌కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **-జియాగూడ, అక్టోబర్ 24**



మెహిదీపట్నం, హుమాయూన్‌నగర్‌లోని దేవునికుంట వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీహోమం ముగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్‌పర్సన్ ఎం.ఎస్.ఉషాప్రభాకర్ రావు పాల్గొని పూజలు చేశారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 24**